క్లుప్తంగా

పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు



బోధన్‌టౌన్: పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని డీఐఈవో రవికుమార్ అన్నారు. బోధన్‌లోని ఉషోదయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడంతో వారిని కార్యాలయంలో గురువారం సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సూర్యప్రకాశ్, డైరెక్టర్ దుష్యంత్, ప్రిన్సిపాల్ ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

రుద్రూర్: మండలంలోని రాయకూర్‌లో రుద్రూర్ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సాయిలు, కళాశాల అసోసియేట్ ఇన్‌చార్జి డీన్ వెంకట్‌రెడ్డి, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బొప్పాపూర్‌లో వైద్య శిబిరం



రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్, బొప్పాపూర్ గ్రామ కమిటీ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజి గంగారాం, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వేమూరి లక్ష్మి, వీడీసీ అధ్యక్షుడు సురేష్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ డాక్టర్ రవీంద్రనాథ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ పహడే, కేవీ మోహన్, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఆచన్‌పల్లికి చెందిన మెట్టు నాగ అచ్చమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కళ్లను కుటుంబ సభ్యులు ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి దానం చేశారు. అచ్చమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ప్రతినిధులకు సమాచారం అందించగా, లయన్స్ కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి పంపించారు.

ఎండ తీవ్రతకు గురికాకుండా ఉండాలి

నందిపేట్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ ఆనంద్‌కుమార్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ విపత్తుల నిర్వహణ శాఖ, అభివృద్ధి ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఎండ వేడిమి తీవ్రంగా ఉన్నట్లు జారీ అయినట్లు తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రజలు సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలనా కోరారు.

రైలు కింద పడి లేగదూడ మృతి

ఎడపల్లి: మండలంలోని జానకంపేట్ శివారులో గురువారం గూడ్స్ రైలు కింద పడి లేగదూడ మృతి చెందింది. రెండు ఇంజిన్ల మధ్య ఇరుక్కున్న లేగ దూడను బయటికి తీయడానికి సిబ్బంది గూడ్స్ రైలును నిలిపి వేసి బయటికి తీశారు. ఈ ఘటన రైల్వే గేట్‌కు కూత వేటు దూరంలో జరగడంతో గంటకు పైగా రైలు నిలిపి ఉండడంతో నిజామాబాద్–బాసర వెళ్లే ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నివేదన్ గుజరాతి జన్మదినం సందర్భంగా బాటసారులకు మజ్జిగను పంపిణీ చేసినట్లు లయన్స్ గ్రీన్ అధ్యక్షుడు జెంటిల్ కిడ్స్ ప్రకాశ్ గురువారం తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు చేపూర్ గణేశ్, డీజే దయానంద్, డీజే వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు సన్నద్ధం

- ఎరువులు చల్లుతున్న రైతులు
- పసుపు పంటపై ఆసక్తి చూపుతున్న వైనం



మెండోరాలో ఎరువులు చల్లుతున్న రైతులు

బాల్కొండ: ఖరీఫ్‌లో పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. నేలను చదును చేస్తూ ఎరువులను చల్లుతున్నారు. మే 25 రోహిణి కార్తె నుంచి రైతులు మక్క పంట సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. పొలాలకు నల్లమట్టి తరలించి నేలలను సిద్ధం చేసుకుంటున్నారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్న రైతులు రోహిణి కార్తే నుంచే పసుపు, మక్క పంటలను విత్తేందుకు సిద్ధంగా ఉన్నారు. ఖరీఫ్‌లో ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో అధికంగా మక్క, సోయా, పసుపు పంటను సాగు చేస్తారు. పసుపు పంట సాగుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు, శ్రమ ఉంటుంది. దీంతో రైతులు ముందస్తుగానే ఖరీఫ్‌కు సిద్ధమవుతున్నారు. ఎరువులు చల్లిన తర్వాత రొటవేటర్ కొట్టి కల్టివేటర్‌తో దుక్కి దున్ని వదిలేస్తారు. ముందుగా లోతు దుక్కులు దున్నిపిస్తారు. ఖరీఫ్ సాగు సన్నద్ధంలో అన్నదాతలు బిజీగా గడుపుతున్నారు.

భారీ ఆశలతో..

ప్రస్తుత ఏడాది పసుపు పంటకు మంచి ధర దక్కడంతో పాటు, రికార్డు స్థాయిలో ధరలు పలుకుతోంది. దీంతో వచ్చే ఏడాదిలోగా పసుపు సాగు చేసేందుకు రైతులు నిర్ణయించారు. దీంతో విస్తీర్ణం తప్పకుండా పెరుగుతుంది. అందుకే అధికంగా రైతులు సేంద్రియ ఎరువులు, నల్లమట్టిని నేలల్లో వేస్తూ భూమిని సారవంతం చేస్తున్నారు. పసుపు క్వింటాలుకు కనీసం రూ. 12వేలకు పైనే ధర పలుకుతుందని ఆశిస్తు రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. పసుపు పంటను జూన్ మొదటివారం నుంచి అధికంగా విత్తుతారు. ప్రస్తుత ఏడాది పసుపు పంటకు ధరలు ఉండటంతో పసుపు రైతుల పంటపండింది. వచ్చే ఖరీఫ్‌లో కూడా మక్క, సోయా పంటను అధికంగా సాగు చేస్తారు. కానీ పసుపు పంట సాగు విస్తీర్ణం పెరిగితే సోయా, మక్కల సాగు విస్తీర్ణం తగ్గుతుంది.

ఎరువులు వేస్తున్నాం



ప్రస్తుతం పనులు లేక పోవడంతో వచ్చే వానాకాలం పసుపు పంటను సాగు చేసే నేలల్లో ఎరువులు వేస్తూ సిద్ధం చేసుకుంటున్నాం. రోహిణిలో మక్కలు విత్తేందుకు సిద్ధమవుతున్నాం. ఎండ కాలంలో సజ్జ, నువ్వు పంటలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం వాటికి ఎక్కువ పని లేదు. – చిన్నారెడ్డి, రైతు

ఆర్మూర్ రోటరీ సేవలు ఆదర్శం

- ప్రభుత్వ పాఠశాలలకు కుర్చీలు, బెంచీలు అందజేత



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సభ్యులు



విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్న రోటరీ సభ్యులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆదర్శంగా నిలుస్తోంది. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆదుకోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించడం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడే విద్యార్థులకు సైకిళ్లు అందించడం, పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం. రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు పలువురు ఆకర్షితులై రోటరీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. రోటరీ క్లబ్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి పదవులు దక్కాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది జూలైలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. ప్రస్తుతం ఆర్మూర్ రోటరీ అధ్యక్షుడిగా పట్వారీ గోపికృష్ణ, కార్యదర్శిగా పట్వారీ తులసీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు రోటరీ క్లబ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఆరుగురి పేద విద్యార్థులకు సైకిళ్లు అందించారు. ప్రతి ఏడాది పల్స్ పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. వృద్ధాశ్రమంలో దుప్పట్లు, అన్నదానం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం, కుర్చీలు, అన్నం ప్లేట్లు అందిస్తున్నారు.

నావంతు సేవ ఎప్పుడు అందిస్తా..



రోటరీ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాను. ఈ ఏడాది నుంచి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి విద్యార్థులకు, వృద్ధులకు, పేద ప్రజలకు సేవలు అందిస్తున్నా. భవిష్యత్తులో కూడా ఆర్మూర్ వాసులకు నా వంతు సేవ ఎప్పుడూ అందిస్తా.

– గోపికృష్ణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు, ఆర్మూర్

సంతోషంగా ఉంది



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవ చేయడం సంతోషంగా ఉంది. రానున్న రోజు ల్లో ఆదర్శవంతమైన ప్రణాళికను రూపొందించి మరిన్ని సేవలందిస్తా. రోటరీ సేవలు అందించడానికి ఎప్పుడూ ముందుంటా. క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి పనిలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉంది.

– పట్వారి తులసికుమార్, కార్యదర్శి

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



బాల్కొండలో మాట్లాడుతున్న ఎంపీపీ సామపద్మ



వర్నిలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వర్

బాల్కొండ: పల్లెల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ముప్కాల్ ఎంపీపీ సామ పద్మ అన్నారు. ముప్కాల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో మాట్లాడారు. వేసవిలో తాగు నీటి తిప్పలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ, ఎంపీడీవో ముజాఫొరొద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో భరత్, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో..

వర్ని: వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో వెంకటేశ్వర్ సూచించారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, నర్సరీలలో మొక్కల పెంపకాన్ని జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. ఎంపీవో చందర్ నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీవి మోసపూరిత హామీలు



బాల్కొండ: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీలు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ముప్కాల్ మండలం నల్లూర్, నాగంపేట్, కొత్తపల్లి గ్రామాల్లో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో గురువారం మాట్లాడారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలన్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

భీమ్‌గల్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బాజిరెడ్డికి మద్దతుగా మండలంలోని చేంగల్, బడా భీమ్‌గల్‌లో ఎమ్మెల్యే గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు భంగపాటు తప్పదు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

ఆర్మూర్: నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటమితో భంగపాటు తప్పదని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో ఆర్మూర్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశాన్ని గురువారం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బాజిరెడ్డి గోవర్ధన్ ప్రసంగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల ప్రజలు అర్వింద్‌కు గట్టి బుద్ధి చెప్పారన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో అభివృద్ధి జరిగే అవకాశమే లేదన్నారు. అంతకు ముందు ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను వేధించే అధికారులను వదిలిపెట్టమని హెచ్చరించారు. బీఆర్ఎస్ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, అయేషా ఫాతిమా షకీల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి



ఎంపీ అర్వింద్‌తో నందిపేట నాయకులు

నందిపేట్: కేంద్ర పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయాలని ఎంపీ అర్వింద్ మండల బీజేపీ నాయకులకు సూచించారు. మండల బీజేపీ నాయకులకు ఎంపీ ఎన్నికల ప్రచారంపై గురువారం దిశానిర్దేశం చేశారు. బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన కొనసాగుతుందని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరేశం, ఆరుట్ల రమేశ్, శేఖర్‌రెడ్డి, కొండాపురం భోజన్న తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తాం



కూలీలతో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి

భీమ్‌గల్: అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని, రాబోయే రోజుల్లో మిగతా వాటిని అమలు చేస్తామని రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్, కిసాన్ కేత్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పల్లికొండ, పిప్రి, బెజ్జోర గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి పార్టీ నాయకులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, నాగేంద్ర బాబు, వాక మహేశ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో మహిళా భవన్‌లో, మామిడిపల్లిలోని పాత జీపీ భవన్‌లో పార్లమెంట్ ఎన్నికలు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎల్ఎఫ్ గ్రూప్ సభ్యులకు, మహిళలకు ఓటుహక్కుపై స్వీప్ నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ రాజు అవగాహన కల్పించారు. అనంతరం మహిళల తో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఈఈ భూమేశ్వర్, సానిటరీ ఎస్సై మహేశ్, టీఎంసీ ఉదయ్‌శ్రీ, రాజలింగం, మహిళలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



బోధన్‌లో ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేస్తున్న ఆర్డీవో



రెంజల్‌లో తహసీల్దార్

బోధన్: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పట్టణ కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని కాలనీల్లో గురువారం పర్యటించి ప్రతి ఇంటికి ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోనేలా చైతన్యం కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ గంగాధర్, బీఎల్‌వోలు ఉన్నారు.

రెంజల్..

రెంజల్: మండల కేంద్రంలో తహసీల్దార్ ఖలీం ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఓటర్లకు అందించారు. అంగన్‌వాడీ టీచర్లు ఓటర్లకు ఓటు ప్రాధాన్యతను వివరిస్తు స్లిప్పులు అందించాలని సూచించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



పెర్కిట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



రుద్రూర్‌లో..



నవీపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ఆర్మూర్‌టౌన్: ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఎలాంటి రోగాలు దరిచేరవని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, గోవింద్‌పేట్ గ్రామంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మలేరియా జ్వరం ఇనాఫిలిస్ అనే దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ దోమలు మురికి నీటిలోను, చెత్త చెదారాల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమలను నివారించడానికి స్ప్రే, దోమతెరలు వాడుతూ దోమల కాటు నుంచి కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు మానస, సాయి, రవి, యాస్మిన్, ఆరోగ్య కార్యకర్తలు ఎస్తేరు రాణి, జక్కుల మోహన్, గణేశ్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో ర్యాలీ

రెంజల్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో దోమల నివారణపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, సిబ్బంది రాణి, మాలాన్‌బీ, ప్రమోదిత, ఉజ్మ, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్, పోతంగల్‌లో..

రుద్రూర్: మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారిణి అయేషా సిద్ధిఖా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఈవో రాజేందర్, హెల్త్ సూపర్‌వైజర్లు రవి, సుమతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలో మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఈవో గోవర్ధన్, డాక్టర్ కరణ్, కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, సూపర్‌వైజర్ జ్యోతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హేమలత, ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, సూపర్‌వైజర్ కిషన్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే మాదిగల ఓట్లు



మాక్లూర్: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఓట్లు కాంగ్రెస్‌పార్టీకేనని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. మాదిగలను మోసం చేసిన బీజేపీకి ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఓట్లు వేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో సభ్యులు జి స్వామి, బి దేవయ్య, బాద్గుణ సాయిలు, ఎం బాబన్న, నక్క రమేశ్, సిరిపురం అబ్బన్న, బి గంగారాం పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మంజుమ్మల్ బాయ్స్ – 12.30 టిల్లు స్క్వేర్ – 3.35, ది ఫ్యామిలీ స్టార్ – 6.35 కొంచెం హట్కె (తెలుగు) – 10.00
స్క్రీన్-2 –	టిల్లు స్క్వేర్ – 12.20, 6.45, 9.45 ది ఫ్యామిలీ స్టార్ – 3.20
స్క్రీన్-3 –	రత్నం (తెలుగు)– 11.30, 2.45, 6.00, 9.15
స్క్రీన్-4 –	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)– 12.35, 3.30, 6.35, 9.30

ఇంటర్‌లో విద్యార్థుల ప్రతిభ

   

జి ప్రసాద్ 976/1000 | సయ్యద్ ఆరీమ్ 965/1000 | జె రామ్‌చరణ్ 454/470 | జశ్వంత్ 419/440

ఆర్మూర్: ఆలూరు మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ ఆర్మూర్ బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ గురువారం తెలిపారు. సెకండియర్ ఎంపీసీలో జి.ప్రసాద్ 976, ఎ మనోహర్ 972, షేక్ షాజాన్ 954, ఎండీ దానిష్ 916, అబ్దుల్ మొసిన్ 913, షేక్ రయ్యాన్ అలీ 905, బైపీసీలో సయ్యద్ ఆరీమ్ 965, సయ్యద్ ఆరిఫ్ 932, ఫస్టియర్ ఎంపీసీలో జె రామ్ చరణ్ 454, బైపీసీలో కె జస్వంత్ 419 మార్కులు సాధించారని అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

ఇద్దరికి రాష్ట్ర స్థాయి ర్యాంకు



సాయిఅంజన్



రుచిష్ణ

ఎడపల్లి: మండలంలోని ఠానాకలాన్‌కు సాయి అంజన్ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటాడు. ఎంపీసీలో 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించాడు. మండలానికి చెందిన దెగ్లూర్ రుచిష్ణ అనే విద్యార్థిని హైదరాబాద్‌లోని ఇంపల్స్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇంటర్ ఫలితాల్లో 470మార్కులకు 468 సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. రుచిష్ణను గ్రామస్తులు అభినందించారు.

బోధన్ కవలల ప్రతిభ



రీతూశ్రీ, సేతూశ్రీ

బోధన్: పట్టణ కేంద్రానికి చెందిన కవల ఆడపిల్లలు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. రీతూశ్రీ, సేతుశ్రీ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంపీసీ చదువుతున్నారు. వీరిద్దరికి ఎంపీసీలో 470 మార్కులు 466 మార్కులు వచ్చాయి. దీంతో పీఆర్టీయూ బోధన్ డివిజన్ అధ్యక్షుడు ఎంబెల్లి శంకర్‌తో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

బాగేపల్లి విద్యార్థులు..



అక్షర



సాయిచరణ్

రెంజల్: మండలంలోని బాగేపల్లికి చెందిన ఇంటర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ కళాశాలలో బాగేపల్లికి చెందిన దేమె అక్షర, పాముల సాయిచరణ్ బుధవారం వెల్లడించిన ఫలితాల్లో అక్షర 467, సాయిచరణ్ 466 మార్కులు సాధించినట్లు మాజీ సర్పంచ్ సాయిలు తెలిపారు.